పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' లో..


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 26.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+10 Pages: 10+10 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 302 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**స్త్రీ ధనంపై భర్తకు హక్కు ఉండదు**

అది ఉమ్మడి ఆస్తి కాదు

దానిని వాడుకున్నా.. తిరిగి ఇవ్వాల్సిందే

సుప్రీంకోర్టు తీర్పు › 5



మెదక్ పట్టణంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు. (ఇన్‌సెట్‌లో) హరీశ్‌రావు

# రాజీనామా లేఖతో నేనొస్తున్నా

## అమరవీరుల స్తూపం వద్దకు నువ్వొస్తున్నవా లేదా?

**ఇవ్వాళ పది గంటలకు కలుసుకుందాం**

**ఇద్దరి లేఖలను మేధావుల చేతిలో పెడదాం**

**హామీలు అమలుచేస్తే నా లేఖ స్పీకర్‌కు ఇస్తరు**

**చేయకుంటే నీ లేఖను గవర్నర్‌కు అందజేస్తరు**

**మెదక్ రోడ్‌షోలో రేవంత్‌కు హరీశ్ సవాల్**

**రాజకీయ సన్యాసంపై తోకముడిచిండని ధ్వజం**

**సీఎం కుర్చీ ఇజ్జత్ తీస్తున్నడని ఆగ్రహం**

> నా ఎత్తు మీద ఉన్న ధ్యాస రైతుల ధాన్యం కొనుగోలు చేయడంలో చూపెట్టు. భువనగిరిలో ఎస్సీ మహిళలపై అరాచకాలు జరుగుతున్నా, 280 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా, ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలె. అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు గాల్లో తేలుతున్నరు. ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్తే భూమ్మీదికి వస్తరు.
>
> **-మాజీ మంత్రి హరీశ్‌రావు**

మెదక్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): 'అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్థూపం వద్దకు శుక్రవారం రాజీనామా పత్రంతో నేను వస్తా.. దమ్ముంటే నువ్వు వస్తావా?' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. 'ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసేది నిజమైతే, ఆరు హామీలు అమలు చేస్తే అమరవీరుల స్తూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం.. నువ్వు చెప్పినవి అమలు చేస్తే నా రాజీనామా లేఖను ఆ మేధావులే స్పీకర్‌కు ఇస్తరు. చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇస్తరు. దానికి సిద్ధమేనా అని అడుగుతున్నా. నువ్వు మాట మీద నిలబడేవాడివి అయితే రా.. రాకుంటే తెలంగాణ ప్రజలకు అర్థమైతది. కొడంగల్‌లో రాజకీయ సన్యాసం తీసుకుంటానని తోక ముడిచినట్టే, ఇప్పుడూ అదే అవుతుంది' అని ఎద్దేవా చేశారు. గురువారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధ్యాన్‌చంద్ విగ్రహం నుంచి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో హరీశ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు కేసీఆర్ ఏం చేశారని మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిని మెదక్ గడ్డ మీదికి తీసుకొచ్చిన ఘనత గులాబీ జెండాకే దక్కుతుందని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాగా ఏర్పడటం వల్లే నామినేషన్ కోసం రేవంత్‌రెడ్డి మెదక్‌కు వచ్చిన విషయం › 6వ పేజీలో



మహబూబాబాద్ మార్కెట్‌లో కూరగాయలు అమ్మే మహిళతో మాట్లాడుతున్న ఎంపీ కవిత

# కాంగ్రెస్‌ను నమ్మి మునిగినం

**మళ్లీ ఎనుకటి రోజులు వచ్చినయ్.. తండాల్లో నీళ్లు లేవ్**

**వరిపంట మొత్తం పోయింది.. మళ్లీ కేసీఆర్ సారే రావాలి**

**బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత ప్రచారంలో ఓ మహిళ ఆవేదన**

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోయామని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం బీఆర్‌ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మార్నింగ్ వాక్‌తోపాటు పట్టణంలోని కూరగాయాల మార్కెట్‌లో వ్యాపారులు, స్థానికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రేగడి తండాకు చెందిన బానోత్ కాళీ అక్కడే ఆకు కూరలు అమ్ముతుండగా, కవిత ఆమె వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అందుకు ఆమె స్పందిస్తూ.. 'మొన్న జరిగిన ఎన్నికలల్ల కాంగ్రెస్ పార్టీ చెప్పింది నమ్మి మోస పోయినం. కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు వరి పంట మొత్తం ఎండిపోయింది. రైతులు పెట్టుబడి ఎల్లక ఇబ్బందులు పడుతుండ్రు. తండావాసులు తాగడానికి నీళ్లు లేక బావుల సుట్టూ తిరుగుతున్నరు. మల్ల ఎనుకటి రోజులు అచ్చినయి. కాంగ్రెసోళ్లు రైతుబంధు ఇయ్యలె. రుణమాఫీ చేయకపాయె. పంటలకు తెచ్చిన అప్పులు పెరిగిపాయె. ఆకుకూరలు పండించడానికి నీళ్లు లేకపాయె. సీఎం రేవంత్‌రెడ్డి ఏ హామీని తీర్చకపాయె. కేసీఆర్ పాలనలో రెండు పంటలు మంచిగ పండి రైతులు ఆనందంగా ఉండె. ప్రతి కాలనీకి తాగు నీరొచ్చింది. అందరికీ లాభంగుండె. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలె. మళ్లా కేసీఆర్ సారే రావాలె' అంటూ తన మనసులోని మాటను వెల్లడించింది.

## నాలుగో దశకు ముగిసిన నామినేషన్లు

ఉపసంహరణకు 29 చివరి తేదీ

తెలంగాణ, ఏపీ సహా 10 రాష్ట్రాల్లోని 96 స్థానాలకు మే 13న పోలింగ్ › 5



## నేడు రెండో విడత పోలింగ్

13 రాష్ట్రాల్లోని 89 స్థానాలకు ఎన్నికలు

మొత్తం 1,206 మంది అభ్యర్థులు పోటీ

రెండో విడతలో కేరళ, రాజస్థాన్, త్రిపురలో అన్ని లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తి › 5

## మే 27న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

వరంగల్-నల్లగొండ-ఖమ్మం స్థానానికి షెడ్యూల్ విడుదల › 6

మే 2 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఆది నుంచీ బీఆర్‌ఎస్‌కు కంచుకోట

## టెట్‌పై ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం!

మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్ష

మధ్యలో మే 27న పోలింగ్ › 6

# జనంపై ధరలు 'మోది'!

**బీజేపీ హయాంలో నిత్యావసరాల ధరలు పైపైకి**

**ఉప్పు, పప్పు నుంచి కూరగాయల వరకూ భగ్గు**

**పదేండ్లపాలనలో 300 శాతం వరకూ పెరుగుదల**

**చమురుమంట, సాగు పెట్టుబడి ఖర్చు కారణమే**

**ముగ్గురికి వారం భోజనం ఖర్చు రూ. 2 వేల పైనే**


**ధరలకు కళ్లెం వేయడంలో మోదీ సర్కారు ఫెయిల్**

**సీఎస్‌డీఎస్ సర్వేలో 57% మంది అభిప్రాయం ఇదే**

**ఎన్నికలపై ధరల ప్రభావం ఉంటుందన్న ఓటర్లు** › 5



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లపాలనలో ధరల మోతతో సామాన్యుడి బతుకు దిన దినగండం నూరేండ్ల ఆయుష్షుగా మారింది. మోదీ సర్కారు అసమర్థ విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో పేద, మధ్యతరగతి వారిపై ఏదో రూపంలో నిత్యావసర వస్తువుల ధరల బండ పడుతూనే ఉన్నది. ఇప్పటికే వంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ పెంపుతో ప్రజలు అల్లాడుతుంటే.. పెరిగిన నిత్యావసరాల ధరలు వారిపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. అందుకే ఎన్నికల ఫలితాలపై ధరల ప్రభావం కచ్చితంగా ఉంటుందని నూటికి 57 శాతం మంది చెబుతున్నారు.




# ఇక కేంద్రం దయ?

**మేడిగడ్డ పునరుద్ధరణపై ఆసక్తిచూపని రాష్ట్ర ప్రభుత్వం**

ఎన్‌డీఎస్‌ఏ నివేదికతో లంకె.. ఎమర్జెన్సీ పనులపై కానరాని దృష్టి

బరాజ్ కుంగుబాటు తరువాత రెండు రోజుల్లోనే వచ్చిన నివేదిక

ఆ తరువాత గప్‌చుప్.. ఎన్‌డీఎస్‌ఏ తీరుపై ఇంజినీర్ల ఆగ్రహం

రేవంత్ సర్కార్ నిర్లిప్తత, రాజకీయాలపై అన్నదాతల మండిపాటు

వాతావరణ శాఖ హెచ్చరికలనూ పట్టించుకోని ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): 'కాళేశ్వరం ప్రాజెక్టు వృథా. కమీషన్ల కోసమే కట్టారు. రూ.లక్ష కోట్లు వృథా. అంత ఖర్చు చేసినా ఒక్క ఎకరాకూ నీరివ్వలేదు'- ఇవీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు పదే పదే చేసిన విమర్శలు. ఒకవైపు పంటలు ఎండిపోయి, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తుంటే, ప్రాజెక్టులు అడుగంటడానికి, కాలువలు పారకపోవడానికి మేడిగడ్డ బరాజ్ పిల్లర్లు కుంగడమే కారణమని ఇప్పుడు చెప్తున్నారు. ఆ నిందను మళ్లీ కేసీఆర్‌పైనే మోపి తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తున్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కారుకు అవగాహన ఉన్నదా? అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ ప్రాజెక్టు ద్వారానే › 8వ పేజీలో



# 'కాళేశ్వరం'పై విచారణ ప్రారంభం

**కమిషన్ ఎదుట ప్రాజెక్టుపై నీటిపారుదలశాఖ ప్రజెంటేషన్**

**ఇరిగేషన్ సెక్రటరీ నేతృత్వంలో నోడల్ బృందం ఏర్పాటు**

**అవసరమైతే కేసీఆర్ వివరణ కోరుతామన్న జస్టిస్ ఘోష్**

**ఫిర్యాదుల స్వీకరణకు బీఆర్కేభవన్‌లో ప్రత్యేక బాక్సులు** › 6